بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 17.01.2020 (Telugu)**

# ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప అనుచరులైన హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 17.03.2020 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. గత కొన్ని ఖుత్బా జుమాలలో హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ ప్రస్తావన జరుగుచున్నది. ఈనాడు వారి గురించి చివరి భాగమును ప్రస్తావింతును. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తర్వాత అన్సార్ తమలోని ఎవరెవరిని ఖలీఫాగా ఎన్నుకోదలచిరో వారిలో వీరి పేరు కూడ ప్రత్యేకంగా చెప్పుకుంటారు. వీరు జాతి నాయకులుగా కూడ వుండిరి. హజ్రత్ అబూబకర్ రజి ఖలీఫాగా ఎన్నుకోబడినప్పుడు వీరు కొంచెం తడబాటుకు లోనైరి. ఈ విషయము గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు చాలా వివరంగా తెలిపిరి. తద్వారా ఖిలాఫత్ ప్రాముఖ్యతను కూడ చాటి చెప్పిరి. కావున ఈ విషయమును ప్రస్తావించుట నేను ఎంతో అనివార్యమని భావిస్తున్నాను. ఇది ఇప్పుడెంతో అవసరమైన విషయము కూడ. దాని కంటే ముందు నేనొక చరిత్రాత్మక పంక్తిని కూడ ప్రవేశపెట్ట దలచితిని.

ముస్నద్ అహ్మద్ హంబల్‌లో ఒక హదీసున్నది. హమీద్ బిన్ అబ్దుర్రహ్మాన్ ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినప్పుడు హజ్రత్ అబూబకర్ మదీనా మునవ్వర శివారులో వుండిరి. మదీనాకు చేరుకొని వారు హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హుతో కలిసి సఖీఫా బనూ సాయిదహ్‌కు వెళ్ళిరి. అక్కడికి చేరుకున్న తర్వాత హజ్రత్ అబూబకర్ సంభాషణ మొదలు పెట్టిరి. ఖుర్‌ఆన్, హదీస్‌ల ఆధారముగా వారు అన్సార్ ప్రాధాన్యతను తెలిపిరి. అనంతరం హజ్రత్ సాద్‌ను ఉద్దేశించి ఇట్లనిరి. ఓ సాద్! ఖిలాఫత్‌నకు అర్హులు ఖురైష్‌లగుదురని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పినప్పుడు నువ్వు కూర్చొని వున్న విషయము నీకు తెలియదా? బదులుగా హజ్రత్ సాద్ ఇట్లనిరి. మీరు నిజమే చెప్పారు. మేము మంత్రులము, మీరు రాజులు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. తబ్ఖాతుల్ కుబ్రాలో ఇట్లు వ్రాసి వున్నది. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తర్వాత హజ్రత్ అబూబకర్ ప్రజలు బైఅత్ చేశారు, మీ జాతి కూడ బైఅత్ చేసినందున మీరు కూడ వచ్చి బైఅత్ చేయాలని హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్‌కు సందేశము పంపిరి. అల్లాహ్ ప్రమాణముగా! నేను నా విల్లులో నున్న బాణములన్నిటిని ప్రజలపై విసరనంత వరకు నేను బైఅత్ చేయనని వారు సమాధానము పంపిరి. అనగా వారు నిరాకరించిరి. ఈ విషయము హజ్రత్ అబూబకర్‌నకు తెలియగా బషీర్ బిన్ సాద్ ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా! వారు నిరాకరించారు. వారు హతమార్చబడినను వారు మీ బైఅత్ చేయరు. కావున మీరు వారిని దండించాల్సిన అవసరము లేదు. ఎందుకనగా వారు మీకు నష్టము కలిగించ లేరు. వారిలోని అధికులు బైఅత్ చేశారు. హజ్రత్ బషీర్ ఉపదేశమును పాటిస్తు హజ్రత్ సాద్‌ను హజ్రత్ అబూబకర్ విడిచి పెట్టిరి. అనంతరం హజ్రత్ ఉమర్ ఖలీఫా అయినప్పుడు మదీనా రహదారిలో ఒక రోజు సాద్‌నకు హజ్రత్ ఉమర్ రజి తారసపడిరి. మీరు ఇంతకు ముందున్నట్లే ఇప్పుడు కూడ వున్నారా? అని హజ్రత్ ఉమర్ వారిని అడిగిరి. అవును నేను అలాగే వున్నానని సాద్ బదులిచ్చిరి. అనంతరం వారిట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! మీ మిత్రుడు మాకు మీకంటే అధిక ప్రియులుగా వుండిరి. తర్వాత హజ్రత్ సాద్ సీరియాకు వలస పోయిరని తెలుస్తుంది. హజ్రత్ సాద్ హజ్రత్ అబూబకర్ బైఅత్ చేసిరని ప్రస్తావన కూడ గలదు. واتبع القوم على البيعة وبايع سعد ప్రజలు వంతులవారీగా హజ్రత్ అబూబకర్ బైఅత్ చేసిరి, హజ్రత్ సాద్ కూడ బైఅత్ చేసిరనే ప్రస్తావన తిబ్రి చరిత్రలో వ్రాసి వుంది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తర్వాత

ఖిలాఫత్ గురించి అనుచరులలో విభేదములు ఏర్పడినవి. ఖిలాఫత్ మా హక్కు అని అన్సార్ భావిస్తుండిరి. ఖిలాఫత్ మా హక్కు అని బనూ హాషిమ్ భావిస్తుండిరి. ఖలీఫా ఖురష్‌లలో ఒకరు కావలెనని వలసదారులు భావిస్తుండి రి. కాని వారొక వ్యక్తిని ఇందుకు సూచించ లేదు. ఎన్నుకో వాలని వారు ఆలోచిస్తుండిరి. వారీ విషయమును తెలిపి నప్పుడు అన్సార్, బనూ హాషిమ్ అందరు ఒప్పుకొనిరి. కాని ఒక అనుచరునికి ఈ విషయము అర్థము కాలేదు. అన్సార్ తమలోని వ్యక్తిగా వారిని ఖలీఫాగా ఎన్నుకోదల చిరి. కావున నేను అబూబకర్ బైఅత్ చేయనని వారు తేల్చి చెప్పిరి. ఈ సందర్భము గురించి హజ్రత్ ఉమర్ గారి ఒక వాక్యము గలదు. اُقتلوا سعد అనగా సాద్‌ను హత్య చేయండి. కాని వారు స్వయముగా వారిని హతమార్చ లేదు లేదా మరొకరు వారిని హతమార్చలేదు. భాషా నిపుణులు కొందరు ఇట్లు వ్రాసిరి. హజ్రత్ ఉమర్ భావన ఏమనగా అతనిని బహిష్కరించండి. ఎందుకనగా బహిష్కరణ, జాతి నుండి దూరమగుట కూడ హతము కావడంతో సమానం.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. హజ్రత్ సాద్ హజ్రత్ ఉమర్ ఖిలాఫత్ వరకు బ్రతికి వుండిరి. హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ఖిలాఫత్‌లో సీరియాలో వారు మృతి చెందిరి. వారిని ఎవరు హతమార్చ లేదు. హత్య చేయడమనగా వాస్తవానికి హత్య చేయడమైనచో చాలా ఉద్రేకము గల వ్యక్తిగా వున్నటు వంటి హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు స్వయముగా వారిని ఎందుకు హతమమార్చ లేదు. స్వప్నములో కూడ ఒకరిని హతమైనట్లు చూచినచో బహిష్కరణ, బైకాట్‌గా భావించబడును. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇంకా ఇట్లనిరి. ఈ ఖుత్బా తర్వాత ఒక మిత్రులు నాతో ఇట్లనిరి. సాద్ బైఅత్ చేయకున్నను వారిని సలహాలలో చేర్చుకునే వారు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అలన్హు ఇట్లనిరి. ఈ వ్యక్తి మాటలకు రెండు అర్థములు గలవు. ఒకటి అతడు నా మాటను తిరస్కరించెను. రెండవది లేదా ఖిలాఫత్ బైఅత్ చేయకపోవడం పెద్ద నేరమేమి కాదు.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. అనుచరుల స్థితుల గురించి ఇస్లాం చరిత్రలో మూడు పుస్తకములు చాలా ప్రసిద్ధి చెందినవి. తహ్‌జీబుత్తహ్‌జీబ్, అసాబహ్, అసదుల్ ఘాబహ్. సాద్ ఇతర అనుచరులతో దూరమై సీరియా వెళ్ళి పోయి, అక్కడే మృతి చెందిరని ఈ మూడింటిలో వ్రాసి వున్నది. వారిట్లనిరి. అనుచరులలో సుమారు 60, 70 మంది అనుచరుల పేర్లు సాద్ అని యుండెను. వీరిలోనే ఒకరు సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ కూడ యుండిరి. వీరు స్వర్గస్తులని శుభవార్త పొందిన పది మందిలో ఒకరిగా యుండిరి. ఈ వ్యక్తి సాద్ పేరు విని తక్కువ అవగాహన వలన ఈ సాద్ వేరు, ఆ సాద్ వేరని తెలుసుకోలేక పోయెను. వెంటనే నా ఖుత్బా గురించి స్పందించెను. కాని ఇటు వంటి విషయములు మానవుని విద్యను పెంచక మూర్ఖత్వమును బహిర్గతము చేయును.

ఇంకా వారిట్లనిరి. ఖిలాఫత్ నుండి దూరమగుట వలన ఒక వ్యక్తికి గౌరము లభించదు. హజ్రత్ ఖలీఫా అవ్వల్ రజి ఇట్లనే వారు. ఖలీఫాకు మొదటి శత్రువు ఎవరో మీకు తెలుసా? అనంతరం వారు స్వయముగా ఇట్లు తెలిపిరి. పవిత్ర ఖుర్ఆన్‌ను చదవండి. అతనికి ఇబ్లీస్ శత్రువుగా వుండెనని మీకు తెలిసిపోవును. ఇంకా వారిట్లనిరి. నేను కూడ ఖలీఫానే. నా శత్రువు కూడ ఇబ్లీస్ అగును. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. ఖలీఫా ప్రవక్త కాదనుటలో అనుమా నము లేదు. అతడు ప్రవక్త కాకవపోవడం అనివార్యమే మి కాదు. హజ్రత్ ఆదమ్ ప్రవక్తతో పాటు ఖలీఫాగా కూడ యుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఛాయ ప్రవక్తతో పాటు ఖలీఫాగా కూడ యుండిరి. ప్రతి మానవుడు ఒక రకంగా ఖలీఫా అయినట్లే ప్రవక్తలు కూడ ఖలీఫాలుగా వుందురు. కాని ఇచట ప్రవక్తలు కాని ఖలీఫాల చర్చ గలదు. విధేయత పరంగా వారిలో ప్రవక్తలలో ఎలాంటి తేడా వుండదు. ప్రవక్తల విధేయత మాదిరి గానే ఖలీఫాల విధేయత చేయవలసి వుండును. కాని వీరిద్దరి విధేయతలో కొంత తేడా యుండును. దివ్యవాణి, పవిత్రతకు కేంద్రమైనందుకు ప్రవక్త విధేయత చేయబడును. కాని దివ్యవాణి, వ్యవస్థ అంతటికి కేంద్రమై నందుకు ఖలీఫా విధేయత చేయబడును. అనగా ప్రవక్తపై అవతరించిన దివ్యవాణిని ఖలీఫా అమలు పరచును. ప్రవక్త ప్రారంభించిన వ్యవస్థను ఖలీఫా ముందుకు నడిపించును. అందుకే విద్యావంతులు, తెలిసినవారు ప్రవక్తలకు ఇస్మతె కుబ్రా (పెద్ద గౌరము), ఖలీఫాలకు ఇస్మతె సుఘ్రా (చిన్న గౌరవము) లభిస్తుందని అంటారు. హజ్రత్ ఖలీఫా అవ్వల్ రజి ఇట్లనేవారు. మీరు నా స్వంత

లోపము వలన అల్లాహ్ తఆలా మీపై విధించిన విధేయతను మీరు విడిచి పెట్టలేరు. ఎందుకనగా నేను నిలబడిన కార్యము వేరు. అది వ్యవస్థ కేంద్రీకరణ. కావున నా విధేయత అనివార్యమగును. ప్రవక్తల పనులన్ని అల్లాహ్ తఆలా రక్షణలో వుండును. అలాగే జమాఅత్ వ్యవస్థకు సంబంధించిన ఖలీఫా పనులన్నిటికి అల్లాహ్ తఆలా రక్షణగా వుండును. కావున జమాఅత్‌లో పీడనము కలిగించు లేదా ఇస్లాం విజయమును ఓటమిలో మార్చునటువంటి ఏ తప్పిదములో వారుండరు. ఎందుకనగా వారి పనులను చక్కదిద్దుటకు అల్లాహ్ తఆలా స్వయముగా బాధ్యుడగును. అనగా వ్యవస్థకు సంబంధించిన ఖలీఫాల పనుల గురించి ఖలీఫాలు కాదు అల్లాహ్ బాధ్యుడగును. అందుకే ఖలీఫాలను అల్లాహ్ తఆలా స్వయముగా నిలుపుతాడని అంటారు. అల్లాహ్ తఆలా వివేకము ఆశించినచో ఖలీఫాలు ఫలితముగా ముస్లిములకు నష్టము కలిగించే ఏదేని పని చేసినచో అల్లాహ్ తఆలా అతి రహస్య కారణములతో ఆ తప్పిదపు ఫలితములను మార్చి వేయును. తద్వారా జమాఅత్ క్షీణించే బదులు అభివృద్ధి చెందును. కాని ప్రవక్తలకు ఈ రెండు విషయములు లభించును. అనగా ఇస్మతె కుబ్రా, ఇస్మతె సుఘ్రా. వారు వ్యవస్థతో పాటు అమలు చేయుటకు కూడ కేంద్రముగా వుందురు. కాని కర్మల పవిత్రతకు కేంద్రముగా వుండకపోవడం ప్రతి ఖలీఫాకు అనివార్యము కాదు. కర్మల పవిత్రతకు చెందిన విషయములలో అతడు ఇతర కొందరు దైవ మిత్రుల కంటే తక్కువ వుండే అవకాశ ముండును. కావున కర్మల పవిత్రతకు కేంద్రముగా, జమాఅత్ వ్యవస్థకు కేంద్రముగా వుండే ఖలీఫాలు అయినట్లే పవిత్రత, దైవమిత్రులుగా ఇతరుల కంటే తక్కువ స్థాయి కలిగి వుండే ఖలీఫాలు కూడ కావచ్చును. కాని వ్యవస్థ ప్రతిభలో ఇతరుల కంటే అధిక సామర్థులుగా వుండ వచ్చును. కాని ప్రతి స్థితిలో ప్రతి వ్యక్తి వారి విధేయత వహించవలెను. ఎందుకనగా వవ్యస్థ ఒక రకంగా జమాఅత్ రాజకీయమునకు సంబంధించి వుండును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మాఅత్ రాజకీయము అనగానే జమాఅత్‌నకు రాజకీయముతో సంబంధేమేము న్నదని ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడిరి కావచ్చును. నిఘంటువులో దీనికి అర్థములు ఇట్లు గలవు. వ్యవస్థను నడిపించు పద్ధతి, దుష్కార్యములను నివారించుటకు వ్యవస్థను ఏర్పాటు చేయుట, వివేకము, తెలివితో పరిపాలన కొనసాగించుట, అంతర్జాతీయ వ్యవహారములను సరియైన పద్ధతిలో నడిపించు ప్రతిభ కలిగివ ఉండుట. ఇది నిజమైన రాజకీయము. ఈ పదమును అనుకూల భావములో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఉపయోగించారు. జమాఅత్ రాజకీయమునకు వ్యవస్థ సంబంధించి వుండును. అందుకే ఖలీఫాలు ఒక వైపు వ్యవస్థను నడుపుటలో సామర్థ్యము కలిగి వున్నట్లే ధార్మిక పటిష్టత, దాని భావమును స్థిరపరచుటలో కూడ ప్రతిభ కలిగి వుందురు. కావున అల్లాహ్ పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఖిలాఫత్‌ను ప్రస్తావించిన చోట

وَلَيُمَكِّنَنَّ لَهُمْ دِينَهُمُ الَّذِي ارْتَضَىٰ لَهُمْ

అనెను. అనగా అల్లాహ్ వారి ధర్మమును వారి కొరకు స్థిరపరచును. దానికి ప్రపంచములో విజయము కలిగించును. కావున ఖలీఫాలు ప్రవేశపెట్టు ధర్మము అల్లాహ్ తఆలా రక్షణలో వుండును. కాని ఇది ఇస్మతె సుఘ్రా అనబడును. వారిట్లనిరి. అదనపు విషయములలో వారితో తప్పు దొర్లవచ్చును. ఖలీఫాల మధ్య విభేదములు కూడ వుండవచ్చును. కాని అవి చాలా చిన్న విషయములై వుండును. ప్రధాన సూత్రములలో వారిలో విభేదము వుండనే వుండదు. కావున బైఅత్ చేయని వ్యక్తి, బైఅత్ చేసిన వ్యక్తికి సమానంగా వుండునని భావించు వ్యక్తి వాస్తవానికి బైఅత్, వ్యవస్థను అర్థము చేసుకోలేదు. సలహా గురించి గుర్తుంచు కోవలసి విషయమేమనగా ఒక విషయములో నిపుణుడైన వ్యక్తి ఇతర మతమునకు చెందినను అతనితో సలహా తీసుకోవచ్చును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఒక వాజ్యము విషయములో ఒక ఆంగ్ల న్యాయవాదితో సలహా తీసుకొనిరి. కాని ప్రవక్తృత్వ విషయములో అతనితో సలహా తీసుకొనిరని దీని భావము కాదు. నేను అనారోగ్యానికి గురైనప్పుడు కొందరు అంగ్ల వైద్యులతో సలహా తీసుకుంటాను. కాని ఖిలాఫత్ విషయములలో నేను వారితో సలహా తీసుకున్నానని దీని భావము కాదు. లేదా అనుచరులను ఏ స్థాయిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భావించిరో అదే స్థాయిలో నేను వారిని భావిస్తున్నాని దీని అర్థము కాదు. కావున ఏదేని ప్రాపంచిక విషయములో హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ నిపుణులైనందున వారితో సలహా తీసుకోబడినచో దీని అర్థము వారిని సలహాలలో చేర్చుకునేవారని కాదు. వారిని

సలహాలలో చేర్చుకునే వారని సరియైన కథనమేది లేదు. వాస్తవానికి వారు మదీనాను వీడి సీరియా వెళ్ళిపోయిరి. దేవదూతలు లేదా జిన్నాతులు వారిని హతమార్చెనని అనుచరుల అనేవారు. అనగా వారు ఎలాంటి వివాదము నకు కారణము కాకూడదని అల్లాహ్ తఆలా స్వయముగా వారికి తమ ప్రత్యేక కర్మతో మృత్యువును ప్రసాదించెను. అనగా వారి స్థాయి మరింత దిగజారకూడని ఈ విధంగా చేసెను. ఏది ఏమైనప్పటికి వారు దూరమై పోయిరి.

అనుచరులు వారితో సంతృప్తిగా లేకుండిరని ఈ కథనములు తెలుపుచున్నవి. లేనిచో దేవదూతలు లేదా జిన్నాతులు వారిని హతమార్చెనని వారెందుకు అనే వారు. కనుక ఖిలాఫత్ బైఅత్ చేయకున్నను మానవుడు ఇస్లామీ వ్యవస్థలో తమ స్థాయిని నిలబెట్టుకొనునని భావించుట ఇస్లామీయ సంఘటనలు, బోధనకు వ్యతిరేకం. ఇటువంటి భావములు కలిగి వున్న వ్యక్తి బైఅత్ భావనను ఇసుమంతైనా అర్థము చేసుకున్నాడని నేను భావించను. హజ్రత్ ఉమర్ ఖలీఫాగా ఎన్నికైన తర్వాత రెండున్నర సంవత్సరములలో సీరియా దేశము లోని హూరాన్‌లో హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ మృతి చెందిరి. హజ్రత్ సాద్ సమాధి దమిష్క్ సమీపములోని క్రింది భాగాన మనీహా అనే ఒక గ్రామములో వున్నది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడు నేను ఇద్దరు మృతుల గురించి ప్రస్తావింతును. వారి జనాజ నమాజ్ కూడ చదివింతును. అన్‌షాఅల్లాహ్. మొదటి వారు గౌ॥ సయ్యద్ ముహమ్మద్ సర్వర్ గారు. వీరు సదర్ అన్జుమన్ అహ్మదియ్యకు సభ్యులుగా కూడ వుండిరి. 8 జనవరి తేదీన 85 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون వీరు సూండ్గ, ఒడిశా రాష్ట్రమునకు చెందిన వినమ్ర పూర్వక అహ్మది వంశమునకు చెందిన వారు. వీరి ముత్తాత (తల్లి తరపున) హజ్రత్ సయ్యద్ అబ్దుర్రహీమ్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్స లాంనకు అనుచరులుగా యుండిరి. వీరి తాత (తల్లి తరపున) మౌల్వీ అబ్దుల్ అలీమ్ గారు ప్రముఖ ధార్మిక విద్యావంతులు, కవిగా కూడ వుండిరి. అల్లాహ్ వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి సంతానము కూడ వారి అడుగుజాడలలో నడుచుగాక!

రెండవ జనాజ నమాజ్ గౌ॥ షౌకత్ గౌహర్ గారిది. వీరు డా॥ లతీఫ్ అహ్మద్ ఖురైషీ ఆఫ్ రబ్వా గారి సతీమణి. కీ॥ శే॥ మౌలానా అబ్దుల్ మాలిక్ ఖాన్ గారి కుమార్తె. 5 జనవరి తేదీన రబ్వాలో 77 సం॥ల వయసులో మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون అల్లాహ్ తఆలా ఆమె స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి పిల్లలు కూడ వారి అడుగుజాడలలో నడుచుకొందురు గాక! పుణ్యులు, సత్యవంతులు గాక! ధార్మిక సేవకుల గుదురు గార. ఖిలాఫత్ పట్ల సదా సత్సంబంధము, విశ్వసనీయత కలిగి వుందురు గాక!

*(Summary: Office Nashr-o-Isha'at, ranslation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
| --- | --- |
| ............................................... | ............................................... |
| ............................................... | ............................................... |
| ............................................... | ............................................... |
| ............................................... | ............................................... |